సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శనివారం, జూన్ 08, 2024



## పాఠశాలల్లో తుది దశ
# పనులు పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టి, తుది దశలో ఉన్న మరమ్మతు పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై జిల్లాలోని ఎంపీడీఓలు, సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ పి. గౌతమితో కలిసి కలెక్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగితా పనులు త్వరగా పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. తుది దశకు చేరుకున్న పనులను నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ పాల్గొన్నారు.



## వాహనాల పన్ను చెల్లించాలి
### రవాణశాఖ జిల్లా అధికారి లక్ష్మణ్

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు తమ వాహన పన్ను రవాణా శాఖకు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వీ లక్ష్మణ్ పేర్కొన్నారు. పన్ను చెల్లించన్ని వాహనాలు తనిఖీల్లో పట్టుబడితే సంబంధిత వాహనం పన్నుపై అపరాధ రుసుం మొదటి నెల 50 శాతం, రెండో నెల 100 శాతం, మూడో నెలలో 200 శాతం అదనంగా వసూలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు గమనించి సకాలంలో తమ వాహన పన్నును చెల్లించాలని సూచించారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ
# సర్టిఫికెట్ తీసుకోవాలి



- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం తప్పనిసరిగా రాష్ట్ర అగ్ని మాపక శాఖ నుంచి ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 144 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఆయా దవాఖానల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేసుకున్న వారందరూ తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ వెబ్సైట్ https://fire.telangana.gov.in/ లో తేమ హాస్పిటల్ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసిన అనంతరం అగ్ని మాపక శాఖ వారితో ఫైర్ సేఫ్టీ ఆడిట్ చేయించుకొని ఫైర్ శాఖ ద్వారా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342



## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

### డీఎంహెచ్ఓ తుకారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని పి. హెచ్.సి. పోతంగల్, కోటగిరి సిహెచ్సి ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ధికారి డాక్టర్ తుకారం ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఉమ్మడి మండలాలలోని ఆసుపత్రులలో సిబ్బందితో పలు సూచనలు చేశారు. వర్ష కాలం రావడంతో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రిలోని సిబ్బంది హాజరు పట్టిక, వాక్సిన్ భద్రపరిచే ఫ్రీజ్ ను పరిశీలించారు. కుక్క కాటుకు, పాము కాటుకు ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలని ఆస్పత్రి సిబ్బందికి ఆదేశించారు .హెల్త్ వెల్ నెస్ సెంటర్ లో అన్ని సేవలు అందచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివర్లను పెంచాలని సూచించారు, డెలివరీ ఉన్న వారి వివరాలు అందుబాటులో ఉంచి ప్రతి నిత్యం మానిటర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కరణ్,ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్దన్, సూపర్ వైసర్ జ్యోతి,సాయికుమారి, ఫార్మసిస్ట్, ఎం. ఎల్ .హెచ్. హిమాంజలి, పి.హెచ్ .సి, సి.హెచ్ ,సి. సిబ్బంది ఆశ కార్యకర్త అరుణ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోదార్లకు విజ్ఞప్తి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఎత్తోండ,కోటగిరి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులకు విద్యుత్ ఏఈ. కృష్ణ ఈవిధంగా తెలిపారు. 8- 6- 2024 శనివారం నాడు సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపడుతున్నామని అన్నారు. అందుకుగాను సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు ఇట్టి విషయంలో వినియోగదారాలు సహకరించగలరాని కోటగిరి ఏఈ. నాయిని కృష్ణ తెలిపారు.



## సహకార సంఘానికి తాళం వేసిన రైతులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఎత్తోండ సహకార సంఘానికి రైతులు తాళం వేశారు.వారు మాట్లాడుతూ.. యాసంగి పంట పండించిన 114 మందికి రావాల్సిన డబ్బులు కోటి 80 లక్ష రూపాయలు ఇవ్వడం లేదంటూ కోటగిరి తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.

# సమన్వయంతో పరీక్షను విజయవంతంగా పూర్తిచేయాలి

- గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** అధికారులందరూ సమన్వయంతో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసేలా చూడాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఈ నెల 9 వ తేదీన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 4699 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

**కంట్రోల్ రూం ఏర్పాటు**

ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నెలకొల్పిన కంట్రోల్ రూమ్ 9398684240 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఆర్సీఓ వద్లూరి శ్రీనివాస్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, డీటీఓ లక్ష్మణ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, ఆర్అండ్ బీ ఈఈ శ్యామ్ సుందర్, పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్ పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

**అభ్యర్థులకు సూచనలు**

పరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదు.

**బయోమెట్రిక్ తప్పనిసరి**

ప్రింటెడ్ హాల్ టిక్కెట్లో అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం స్పష్టంగా ఉన్నప్పుడే అది చెల్లుబాటు అవుతుంది. కాబట్టి లేజర్ ప్రింటర్తో లేదా కలర్ ప్రింటర్తో ఏ4 సైజు కాగితంపై ముద్రించిన హాల్ టిక్కెట్ని తీసుకోవాలి. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటోను అతికించాలి. లేనిపక్షంలో అనుమతించరు. ఒకవేళ డౌన్లోడ్ చేసిన హాల్ టిక్కెట్లో అస్పష్టమైన ఫోటో ఉన్నట్లయితే, అభ్యర్థి మూడు (3) పాస్పోర్ట్ సైజు ఫోటో లను విధిగా అండర్ టేకింగ్తో పాటు చివరిగా చదువుకున్న విద్యా సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్ చేత ధ్రువీకరణతో తీసుకురావాలి (ఫార్మాట్ వెబ్సైట్ https://www.tspsc.gov.in) లో అందుబాటులో ఉంది). లేకుంటే పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

పరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. ఒకవేళ బయోమెట్రిక్ ఇవ్వకుంటే సదరు అభ్యర్థి జవాబు పత్రం మూల్యాంకనం చేయబోమని కమిషన్ స్పష్టం చేసింది. అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు.

అభ్యర్థులకు వ్యక్తిగత సమాచారం ముద్రించిన ఓఎంఆర్ జవాబుపత్రాన్ని ఇస్తారు. అభ్యర్థులు ఓంఎఆర్, ప్రశ్నపత్రంలో ముద్రించిన నిబంధనలు సూచనలు పాటించాలి.

అభ్యర్థుల సౌకర్యార్థం నమూనా ఓఎంఆర్ పత్రాన్ని కమిషన్ వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. ఈ కాపీని వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. అందులోని సూచనల ప్రకా రం సరైన విధానంలో వివరాలు రాయడంతో పాటు బబ్లింగ్ చేయడాన్ని ప్రాక్టీస్ చేసుకోవాలి.

అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు పరీక్ష ముగిసిన తరువాత ఓఎంఆర్ పత్రాన్ని ఇన్విజిలేటర్కు అప్పగించాలి. హాల్ టికెట్ పై ముద్రించిన సూచనల కాపీని కూడా కమిషన్ ఇప్పటికే వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. సూచనలు జాగ్రత్తగా చదివి పరీక్ష సమయంలో వాటిని పాటించాలి. అభ్య ర్థులు పొరపాట్లు చేసినా, ఓఎంఆర్, హాల్ టికెట్లలోని నిబంధనలు పాటించకున్నా.. కమిషన్ ఎలాంటి బాధ్యత వహించదు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్ లో 2002-2003 వ సంవత్సరంలో10 వ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరు కలిసి వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఒకరినొకరు ఆనాటి గత 21సంవత్సరాల తరగతి గది రోజులు తీపి గ్యాపకాలు గుర్తు చేసుకున్నారు ఒకరి నొకరు కష్ట సుఖాలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, వనిత, గోగులోత్ సంతోష్, రామచందర్, సంకు మనోహర్, గంగజల, విమల,చిట్యాల కిరణ్ కుమార్, గంగ నర్సయ్య,యాటం కృష్ణంరాజు , బన్న త్రివేన్, మంజూష, గోవింద్, విద్యాసాగర్, మహేందర్, విజయ్, రాజేష్, రజిత,సరిత, నాగమణి,నాజీయా, జ్యోతి, రాఘువేంద్ర,గట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా జువ్వాడి వివాహ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి భవన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, రిజ్వాన్, ముల్క ప్రసాద్, గుంటుక రాజు, తెడ్డు విజయ్, ఏ ఆర్ అక్బర్, తుపాకుల బాజన్న, గంగధారి రమేష్, గంగధారి చంద్రశేఖర్, చిట్యాల సందీప్, పిన్నంశెట్టి మధుసూదన్, మాజీ సర్పంచ్ పూదరి నరసయ్య, ప్రసాద్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు అనంతరం పట్టణంలోని నిరాశ్రయులకు కాంగ్రెస్ నాయకులు చిట్ మెల్లి రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

# రైతులకు అందుబాటులో ఉండాలి

- సాగులో మెలకువలు అందించాలి
- ఎరువులు, విత్తనాలకు కొరత లేదు
- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ సాగుపై జిల్లాలోని ఏఓలు, ఏఈఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఏఓలు, ఏఈఓలు తమ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండా లని, సాగులో మెలకువలు అందించాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన తరువాత కచ్చితంగా రసీదు తీసుకోవాలని పేర్కొన్నారు. లూజ్ విత్తనాలు, ఎలాంటి గుర్తింపు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ, వ్యవసాయ శాఖ గుర్తింపు ఉన్న పత్తి విత్తనాలు సాగు చేయాలని సూచించారు. దీనితో ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని దుకాణాల్లో నిత్యం తనిఖీ చేయాలని, స్టాక్ రిజిస్టర్, నిలువలు సరి చూసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని రైతులు విత్తనాలు, ఎరువుల విషయంలో ఆందోళన పడవద్దని, వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకు విత్తనాలు, ఎరువులు వాడాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతులకు సూచనలు

**2024 కి పత్తి విత్తనాలు కొనేముందు తెలుసుకోవాల్సిన విషయాలు**

1 బోల్ గార్డ్ ii ప్యాకెట్ రూ.864 మాత్రమే
2 విత్తనాలకి సంబంధించి బిల్ (రసీదు) తీసుకోవాలి. 3 మీ గ్రామంలో కానీ, మీ మండలంలో కానీ, మీ జిల్లాలో కానీ అధీకృత (లైసెన్స్) విత్తన డీలర్ దగ్గర మాత్రమే తీసుకోవాలి. పత్తి పంట యొక్క పత్తి దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయేవరకు బిల్ ( రసీదు ) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి.
4 తీసుకున్న బిల్ ( రసీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలి
5 విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలి
6 ప్రతి విత్తన ప్యాకెట్ మీద geac నెంబర్ ఉందా లేదా చూసుకోవాలి
7 గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీ మండల వ్యవసాయ అధికారికి చెప్పండి
8 పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనలు, లూస్ విత్తనాలు అమ్మినచో మాకు ఫోన్ లో సంప్రదించండి.
9 అధీకృత (లైసెన్స్) డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదు.



# ఆంగ్లభాషపై పట్టు ఉజ్వల భవితకు తొలిమెట్టు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మండల విద్యాధికారి దూస రఘుపతి అన్నారు. పోపా ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ అత్యుత్తమంగా ఉందని అన్నారు. పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో గత 30 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు నేటితో ముగిసినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ తెలిపారు. 120 మంది విద్యార్థులు ఆంగ్ల భాష శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ మాట్లాడుతు 10 మంది ఆంగ్ల విషయ నిపుణులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. పోపా ద్వారా వేసవి శిక్షణా శిబిరం విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఉన్న న్యూనతను, భాషపై పట్టును పెంచేందుకు దోహద పడిందని అన్నారు. విద్యార్థులు అనర్గళంగా ఆంగ్ల భాషను మాట్లాడటం లక్ష్యం సిద్ధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల భాషపై శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్ట) మరియు బూర శ్రీనివాస్ ఇంగ్లిష్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపా సభ్యులు మండల విద్యాధికారి దూస రఘుపతి, గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, వాసాల హరిప్రసాద్, ఆడేపు వేణు, బూర శ్రీనివాస్, చేరాల తిరుపతి, భైరీ రమాదేవి, కనుకుంట్ల తిరుమల, కొడం పూర్ణిమ, చేరాల ప్రభాకర్, సాంబారి జయరాం, లకుం సదానందం, చౌకి చంద్రశేకర్, మెర్గు వెంకటేశం, కొడం దత్తు, మహేష్, భైరి రవీందర్, ఆంకారపు జ్ఞానోభ, బొల్లి భగవాన్, మామిదాల భూపతి, గెంట్యాల భూమేష్, ఉషకోల మనోహర్, నాగుల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, జక్కనీ శ్రీనివాస్ , సామల తిరుపతి, గాజంగీ తుకారాం,ఇప్పకాయల ప్రకాష్, గూడూరి రవీందర్,లక్ష్మి ప్రసాద్ శ్రీపతి భూమేష్, ద్యవనపల్లి పరమేశ్వర్, కొడం శ్రీనివాస్, ఒడ్నాల శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.








## నేడు తెలుగు రాష్ట్రాల్లో
# మృగశిర కార్తె

- భారీగా చేపల విక్రయాలు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో
- చేపమందు పంపిణీ ప్రారంభం
- సర్వం సిద్ధం చేసిన ప్రభుత్వం

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యం సిద్దిస్తుందని ప్రజల విశ్వాసం. ఈ డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలను హైదరాబాద్ నగరానికి దిగుమతి చేస్తున్నారు. హైదరాబాద్ నగరం లోనే అతి పెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్ కు మృగశిర కార్తెకు రెండు రోజుల ముందే చేపలు పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి. సాధారణ రోజుల్లో మార్కెట్ లో 15 టన్నుల నుంచి 20 టన్నుల చేపల విక్రయాలు జరుగుతాయి. మృగశిర కార్తె సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50 టన్నుల నుంచి 70 టన్నుల చేపలు దిగుమతి అవుతాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. బొచ్చ, రవ్వ చేపలు కిలో రూ.100 నుంచి 120కి విక్రయించారు. కొర్రమీను చేపలు కిలో రూ.400 నుంచి రూ.450కి విక్రయించారు. చిన్న సైజు చేపలు కిలో 100 రూపాయల చొప్పున విక్రయించారు. మృగశిర సందర్భంగా వీటి ధరలు శుక్రవారం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. రాష్ట్రంలో చేపల ఉత్పత్తి అధికం కావడంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, చేవెళ్ల జిల్లాలతో పాటు ఏపీ లోని కైకలూరు, తెనాలి, ఆకివీడు ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకున్నట్లు ముషీరాబాద్ వ్యాపారులు చెబుతున్నారు.

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో..**

చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమైంది. శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేసింది. ఏటా మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమా సమస్య, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవాళ్ల కోసం బత్తిన కుటుంబీకులు చేపమందు పంపిణీ చేస్తున్నారు. ఈ మందు కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తరలిరానున్నారు. ఈసారి కూడా శుక్రవారం నుంచే ప్రజలు భారీ సంఖ్యలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుంటున్నారు. చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చేప మందు కోసం వచ్చే ప్రజల కోసం రెండు రోజుల పాటు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ మార్గంలో 130 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల తో పాటు ప్రధాన బస్టాండ్లు అయిన జేబీఎస్, ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ తెలిపింది.



# ప్రత్యేక శ్రద్ధతో బడిబాట నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రతి బాలిక పాఠశాలలో అడ్మిషన్ పొందేలా చూడాలి
- జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ
- బాల కార్మికులను గుర్తించి వెంటనే వారిని పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదు చేయాలి
- పాఠశాలల్లో బాలికల విద్యార్థిణుల డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల చిన్నారుల సంపూర్ణ వివరాల నివేదికను సమర్పించాలి
- బడిబాట కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికల తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా శారీరక లోపంతో ఉన్న చిన్నారుల వివరాలు సేకరించాలని, వారికి సైతం విద్యా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగుల చిన్నారుల జాబితాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇటుక బట్టీలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, నిడదలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరూ పాఠశాలలో నవోదయల చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే కలిగే లాభాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు అందుబాటులో ఉన్న నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయుల వివరాలు వివరించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. గ్రామాలలో ఇప్పటివరకు పాఠశాలల్లో నమోదు చేసుకుని పిల్లలను గుర్తించి వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలి, ప్రత్యేక విద్య అవసరమున్న విద్యార్థులను గుర్తించి వారిని భవిత సెంటర్లో నమోదు చేయాలని అన్నారు.

జూన్ 11న ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 12న ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనులు వివరించాలని, జూన్ 13న జిల్లాలో చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం గురించి పాఠశాలలో వివరించాలని, జూన్ 14న ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. జూన్ 15న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జెడ్పీ సీఈవో ఉమరాణి, జిల్లా వైద్య అధికారి సుమన్ మోహన్ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# సాహిత్య యోధుడు దాశరథి రంగాచార్య

**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
99121 97694



కలం యోధుడు, కవి శిఖామణి, ఆయన పదాలలో పోరాటం, సామాజిక స్పృహ, మానవత్వం, ప్రకృతి సౌందర్యం, ప్రేమ భావోద్వేగాలు, అన్ని ఒకే తూనీలా నిలిచాయి. తెలుగు సాహిత్యంలో కొత్త యుద్ధానికి నాంది పలికిన మహానుభావుడు మహనీయుడు దాశరధి రంగాచార్యులు.దాశరధి రంగాచార్య – 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యంలో ఒక విలక్షణమైన వ్యక్తిత్వం. కవి, రచయిత, ఉద్యమకారుడు, అనువాదకుడు ఇలా ఎన్నో పాత్రల్లో ఆయన రాణించారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, వారి కష్టాలను, పోరాటాలను తన రచనల ద్వారా చిత్రీకరించిన మహాకవిగా ఆయన ప్రసిద్ధి చెందారు. 1928 ఆగస్టు 24న మహబూబాబాద జిల్లా, చిన్న గూడూరు గ్రామంలో జన్మించిన ఆయన, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో ఎం.ఏ. పట్టా పొందారు.ఉపాధ్యాయుడిగా, అనువాదకుడిగా, రచయితగా పనిచేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 1948లో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని కారాగారంలో కూడా కొంతకాలం రంగాచార్య 50 కి పైగా నవలలు, 200 పైగా కథలు, అనేక కవితలు నాటకాలు, వ్యాసాలు ఇలా అనేక రకాల రచనలు చేశారు."క్రాంతి", "తెలంగాణ", "మా భూమి", "స్వప్నవాహిని" వంటి ఆయన రచనలు తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రాచుర్యం పొందాయి. తెలంగాణ యాస, సంస్కృతిని పునరుజ్జీవింపజేయడంలో ఆయన రచనలు ముఖ్య పాత్ర పోషించాయి."వేదాలు – నేను" అనే అనువాద రచన ద్వారా వేదాలను సామాన్యులకు అర్థమయ్యేలా చేశారు. మోదుగు పూలు, చిల్లర దేవుళ్ళు, రానున్నది ఏది నిజం! జానపదం, వంటి రచనలు ప్రసిద్ధి చెందాయి. నల్లవాగు, ఆత్మకథ, జీవనయానం వంటి ప్రసిద్ధి చెందిన కథలను రాశారు.నాలుగువేదాలు, ఇక్బాల్ కవితలు, మానస కవిత, జనరంగం, భారత సూక్తము వంటి కవిత సంకలనాలను వెలువరించారు. శబ్ద శ్వాస, వేదం జీవననాదం, శతాబ్ది, అక్షర మందాకిని వంటి వ్యాసా సంకలనాలను ముద్రించారు. దాశరథి రంగాచార్య సాహిత్య సేవకు గాను అనేక పురస్కారాలు అందుకున్నారు. 1976లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1986లో కేంద్ర సాహితీ అకాడమీ అవార్డుతో సహా 1990లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు జల శాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ పురస్కారం. 2000 సంవత్సరంలో తెలుగు సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. రంగాచార్య సరళమైన భాష, హృదయాన్ని స్పృశించే శైలి ఆయన రచనలకు ప్రత్యేకతను సమకూర్చి పెట్టింది. రంగాచార్య రచనలలో తెలంగాణ జీవనం స్పష్టంగా చూడవచ్చు. గ్రామీణ భాష వ్యక్తీకరణ సామాజిక సమస్యల చిత్రన ఆయన రచనలకు ప్రత్యేకత. ఆయన రచనలలో హాస్యం వ్యంగం కూడా చోటు చేసుకున్నాయి. తెలంగాణ సాహిత్యం పై రంగాచార్య గణనీయమైన ప్రభావం చూపించారు. తెలంగాణ జీవన సంస్కృతిని తెలుగు సాహిత్యంలోకి తీసుకువచ్చిన ఘనత రంగాచార్యులకే దక్కుతుంది. ఆయన రచనలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చాయి. తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన శైలికి నాంది పలికాయి రంగాచార్య రచనలు.

దాశరథి రంగాచార్య తెలుగు సాహిత్యానికి ఒక అమూల్యమైన రత్నం. తెలంగాణ ప్రజల గొప్ప కథనకారుడు, సాహిత్య యోధుడు గా ఆయన ఎప్పటికీ గుర్తుంచుకోబడతారు. 2015 జూన్ 8న దాశరధి రంగాచార్యులు తన 86 సంవత్సరాల వయసు మరణించారు.

**(దాశరధి రంగాచార్యులు వర్ధంతి సందర్భంగా)**